శివ సంకల్పమస్తు

మనసు అనేది అన్ని క్రియలకు మూలం. ఎప్పుడైతే మనసు శుభసంకల్పంతో నడుస్తుందో, అప్పుడు జీవితం ధర్మమార్గంలో సాగుతుంది. పరమశివుడికి అభిషేకం చేయడానికి ముందే మహన్యాసంలో 'తన్మే మనశ్శివసంకల్పమస్తు' అనే మకుటంతో 38 మంత్రాలు కనిపిస్తాయి. నా మనసు శివమయమైన, శ్రేయోమార్గాన్ని చూపించే సంకల్పాలతో నిండిపోవాలి.... అని ఆ మంత్రాలకు స్థూలంగా అర్థం. శివసంకల్ప మంత్రాలను ఎవరైతే సదా ధ్యానిస్తూ ఉంటారో వారు అన్ని దుఃఖాలనుండి పరమమోక్షాన్ని పొందుతారు. శివసంకల్ప మంత్రాల తాత్పర్య, విశేషాలివి...

- హరి ఫణిరాజదత్త ఘనపాఠీ

1. యేనేదం భూతం భువనం భవిష్యత్పరిగృహీత మమృతేన సర్వం। యేన యజ్ఞస్త్రాయతే సప్తహోతా తన్మే మనశ్శివసంకల్పమస్తు॥

దేనిద్వారా ఈ గతము, వర్తమానము, భవిష్యత్తు, సమస్తమూ అమృతంతో ఆవరించి ఉన్నదో, ఏ సప్తహోతల రక్షణలో ఉన్న యజ్ఞం ఉన్నదో... ఆ దివ్యతత్త్వము నా మనస్సున శుభసంకల్పంగా ఉండుగాక!

2. యేన కర్మాణి ప్రచరన్తి ధీరా యతో వాచా మనసా చారు యన్తి। యత్సమ్మితమ్మనస్సంచరన్తి ప్రాణినస్తన్మే మనశ్శివసంకల్పమస్తు॥

ధీరులు ఏ అందమైన వాక్కు, మనస్సుల చేత కర్మలను బాగా నడిపిస్తున్నారో... దేనిద్వారా ప్రాణుల మనస్సులు సమతుల్యంగా సంచరిస్తున్నాయో... ఆ దివ్యతత్త్వం నా మనస్సున శుభసంకల్పంగా ఉండుగాక!

3. యేన కర్మాణ్యపసో మనీషిణో యజ్ఞే కృణ్వంతి విదథేషు ధీరాః। యదపూర్వం యక్ష్మ మన్తః ప్రజానాం తన్మే.....స్తు॥

దేనిద్వారా జ్ఞానవంతులైన యజ్ఞకర్తలు, ధీరులు యజ్ఞంలో సభలలో కర్మలను గ్రహిస్తారో... ఏది ప్రజలకు అపూర్వమైన దైవతత్త్వమో, ఆ దివ్యతత్త్వం నా మనస్సును శుభసంకల్పంతో నింపుగాక!

4. యత్ప్రజ్ఞానముతచేతో ధృతిశ్చ యజ్జ్యోతిరంతరమృతం ప్రజాసు। యస్మాన్న ఋతే కించన కర్మ క్రియతే తన్మే.....స్తు॥

ఏది ప్రజలలో ప్రజ్ఞానం, చైతన్యం, ధైర్యం, అంతరంగంలోని అమృతమయమైన జ్యోతియో... ఏ సత్యం(జ్ఞానం) లేకుండా ఏ కర్మకూడా చేయడానికి వీలులేదో, ఆ దివ్యతత్త్వం నా మనస్సును శుభసంకల్పంతో నింపుగాక!

5. సుషారథిరశ్వాని వయం మనుష్యాన్మే నియతే పశుభిర్వాజినీవాన్। హృత్ప్రతిష్ఠం యదచరం యవిష్ఠం తన్మే...స్తు॥

మేము సుపరిపాలితమైన గుర్రాలను (సాధనాలను) కలిగియున్న సారథులవలె... బలగాలు, పశువులతో సమృద్ధి కలిగిన యజమానులమై... సాధారణ మనుష్యులకంటే ఉత్తములముగా జీవించే తత్త్వం హృదయంలో స్థిరమై, చలసం లేని, అతి యవ్వనమైన దివ్యతత్త్వం నా మనస్సును శుభసంకల్పంతో నింపుగాక!

6. యస్మిన్నృచస్సామ యజూగంషి యస్మిన్ ప్రతిష్ఠారశనాభా విభారాః। యస్మిగ్గంశ్చిత్తగ్‌ం సర్వమోతం ప్రజానాం తన్మే...స్తు॥

దేనిలో ఋగ్వేద, సామవేద, యజుర్వేద మంత్రాలు ప్రతిష్ఠితమై యున్నవో, దేనిలో ప్రజల చిత్తమంతా అల్లబడి యుందో, ఏదైతే అన్ని ఆధారాల పునాదియో —— అది నాకు శివసంకల్పంగా కలుగుగాక.!

7. యదత్ర షష్ఠం త్రిశతగ్‌ం శరీరం యజ్ఞస్య గుహ్యం నవ నావమాయ్యం। దశపంచత్రిగ్‌ంశతం యత్పరం తన్మే....స్తు॥

ఈ యజ్ఞశరీరంలో(మనుష్యశరీరంలో) 360 అవయవాలు ఉన్నాయి. ఇది ఒక రహస్యమయమైన యజ్ఞం. అందులో తొమ్మిది ద్వారములు కలవు; 365 (దశ+పంచ+త్రి శతమ్) పరమమైన కాలమానం (దినరూపములు) కలవు. ఆ జ్ఞానం, ఆ శక్తి, నాకు శివసంకల్పంగా కలుగు గాక.

8. యాజ్జాగ్రతో దూరముపైతి సర్వం తథ్సుప్తస్య తథైవేతి। దూరంగమం జ్యోతిషాం జ్యోతిరేకం తన్మే....స్తు॥

మనిషి జాగ్రదవస్థలో ఉన్నప్పటికీ, నిద్రలో ఉన్నప్పటికీ, ఏ పరమజ్యోతివలన మనస్సు (చైతన్యం) సమస్తాన్నీ దూర దూరాలకూ చేరుస్తుందో అటువంటి ఆ దివ్యతత్త్వం నా మనస్సును శుభసంకల్పంతో నింపుగాక!

9. యేనేదం విశ్వం జగతో బభూవ యే దేవాపి మహతో జాతవేదాః। తదేవాగ్నిస్తద్వా యుస్తత్సూర్యస్తదు చంద్రమాస్తన్మే మన...స్తు॥

దేనిద్వారా ఈ సమస్త జగత్తు ఉద్భవించిందో, ఏ మహత్తత్త్వం నుండి అగ్ని, వాయువు, సూర్యుడు, చంద్రుడు మొదలుగా దేవతలూ ఉద్భవించారో – ఆ పరమాత్మ స్వరూపమైన మనస్సు నాకు శివసంకల్పంగా కలుగుగాక!

10. యేన ద్యౌః పృథివీ చాన్తరీక్షం చ యే పర్వతాః ప్రదిశో దిశశ్చ। తేనేదం జగద్వ్యాప్తం ప్రజానాం తన్మే....స్తు॥

దేనివల్ల ద్యులోకం, పృథివి, అంతరిక్షం, పర్వతాలు, దిశలు, ఉపదిశలు అన్నీ వ్యాపించి ఉన్నాయో, అదే ప్రజలలోనూ, ఈ జగత్తంతా వ్యాప్తమై ఉన్నది. ఆ పరమశక్తియైన మనస్సు నాకు శివసంకల్పంగా కలుగుగాక.

11. యే మనో హృదయం యే చ దేవా యే దివ్యా ఆపో యే సూర్యరశ్మిః తే శ్రోత్రే చక్షుషీ సంచరంతం తన్మే....స్తు॥

ఈ మనస్సు మన ఇంద్రియాలలో సంచరిస్తూ వినికిడి, దృష్టి వంటి అనుభవాలకు జీవం ఇస్తుంది. కనుక హృదయస్థమైన ఈ మనస్సు, దివ్యత్వంగల వస్తువులు, దివ్యమైన జలాలు, సూర్యకిరణాలుగా చెవులలో, కన్నులలో గోచరిస్తున్న ఆ దివ్యతత్త్వం నా మనస్సును శుభసంకల్పంతో నింపుగాక!

12. అచిన్త్యం చాప్రమేయం చ వ్యక్తావ్యక్త పరం చ యత్। సూక్ష్మాత్సూక్ష్మతరం జ్ఞేయం తన్మే...స్తు॥

ఆలోచనకు అందనిది, కొలవలేనిది, జగదవ్యక్తములకు మించినది, అణువుకన్నా అత్యంత సూక్ష్మమైన పరమచైతన్యమే మనస్సు. ఆ మనస్సు ఎల్లప్పుడూ శివసంకల్పంగా ఉండుగాక.

13. ఏకా చ దశ శతం చ సహస్రం చాయుతం చ। నియుతం చ ప్రయుతం చార్బుదం చ న్యర్బుదం చ తన్మే....స్తు॥

మనస్సు ఒకటా? కాదు పదా? కాదు వందలా? కాదు వేలా? మరి అసంఖ్యాకమా? అవును, ఎంత పెద్ద సంఖ్యలతోనైనా మనస్సు తాలూకు పరిమాణాన్ని చెప్పలేం. అది అపారము, అనంతము అయినది. ఆ అపారమైన విశ్వచైతన్యమే నా మనస్సు. ఆ మనస్సు ఎల్లప్పుడూ శివసంకల్పంగా ఉండుగాక!

14. యే పంచ పంచాదశ శతగ్ం సహస్ర మయుతం న్యర్బుదం చ। తే అగ్నిచిత్తేష్టకా స్తాగ్ం శరీరం తన్మే....స్తు॥

యజ్ఞంలో విస్తారమైన సంఖ్యాకముగా ఇటుకలతో అగ్నిచిత్ నిర్మిస్తుంటారో, అదేవిధంగా మనస్సుకూడా అసంఖ్యాకంగా శరీరరూపం కలిగి ఉన్నది. ఆ మనస్సు ఎల్లప్పుడూ నాకు శివసంకల్పంగా ఉండుగాక!

15. వేదాహమేతం పురుషంమహాన్త మాదిత్యవర్ణం తమసః పరస్తాత్। యస్య యోనిం పరిపశ్యంతి ధీరాస్తన్మే....స్తు॥

ఏ మహాపురుషుణ్ణి ఆయనే ఆదిత్యుని వంటి ప్రకాశవంతుడు, అజ్ఞానాంధకారానికి అతీతుడు... ఆయన మూలస్వరూపాన్ని, జనన రహస్యాన్ని ధీరులు, జ్ఞానులు మాత్రమే దర్శించగలరని వేదాలు తెలియచెబుతున్నవో – ఆయనే నా మనస్సుకు మంగళకరమైన శివసంకల్పాలను ప్రసాదించుగాక.

16. యస్మైతం ధీరాః పునంతి కవయో బ్రహ్మణమేతం త్వా వృణతమిందుం। స్థావరం జంగమం ద్యౌరాకాశం తన్మే....స్తు॥


మనస్సు శుద్ధమైతే, అది చంద్రునివలె శాంతమయమవుతుంది. ఋషులు దానినే బ్రహ్మస్వరూపమని తెలుసుకుంటారు. ఇది సర్వజగత్తులో వ్యాపించి ఉంటుంది. ఆ మనస్సు ఎల్లప్పుడూ నాకు శివసంకల్పాన్ని ప్రసాదించుగాక!

17. పరాత్పరతరం చైవ తత్పరాచ్చైవ యత్పరం। యత్పరాత్పరతో జ్ఞేయం తన్మే...స్తు॥

ఏదైతే అత్యుత్తమమైనదిగా తెలియబడుతున్నదో దానికన్నా ఉత్తమమైనదే మనస్సు. అసలు దానిని ఇంతమాత్రమే ఉత్తమమైనది అని పరిమితం చేయలేము. అట్టి మనస్సు నాకు ఎల్లప్పుడూ శివసంకల్పంగా ఉండుగాక!

18. పరాత్పరతరం బ్రహ్మ తత్పరాత్పరతో హరిః। యత్పరాత్పరతో ధీశం తన్మే....స్తు॥

ఉత్తములలో ఉత్తముడు బ్రహ్మ. బ్రహ్మకన్నా ఉత్తముడు శ్రీహరి. ఆయనకన్నా ఉత్తముడు ఈశ్వరుడు. ఆ ఈశ్వరుడు నా మనస్సును శివసంకల్పమౌ గాక.



19. యా వేదాదిషు గాయత్రీ సర్వవ్యాపీ మహేశ్వరీ। ఋగ్యజుస్సామాథర్వై శ్చ తన్మే....స్తు॥

ఏ గాయత్రీదేవి, వేదాలన్నిటిలో ఋగ్యజుస్సామములుగా ఆవిష్కృతమై సర్వవ్యాప్తురాలై మహేశ్వరిగా విరాజిల్లుచున్నదో, ఆమె నాకై శ్రేయస్సును ప్రసాదించును గాక.

20. యో వై దేవం మహాదేవం ప్రయతః ప్రణవశ్శుచిః। యస్సర్వే సర్వవేదాశ్చ తన్మేమనశ్శివసంకల్పమస్తు॥

ఏదైతే వేదాలన్నిటిలో పవిత్రమైనదిగా... నిత్యమై దివ్యమైన పరమేశ్వర తత్త్వమై ఉన్నదో – ఆ శివస్వరూపమైన సంకల్పం నా మనసున కలుగు గాక.

21. ప్రయుతః ప్రణవోంకారం ప్రణవం పురుషోత్తమం। ఓంకారం ప్రణవాత్మానం తన్మే.....॥

ఓంకారమైన ప్రణవమే పురుషోత్తముడు. అదే మన ఆత్మస్వరూపం కూడా. ఆ ఓంకార ప్రణవమే నాకై ఎల్లప్పుడూ శివసంకల్పమైన శుభఫలం ప్రసాదించు గాక.

22. యో2సౌ సర్వేషు వేదేషు పఠ్యతే హ్యాయమీశ్వరః। అకాయో నిర్గుణో హ్యాత్మా తన్మే...స్తు॥

ఎవరైతే పరమపురుషుడుగా అన్ని వేదాలలో

శివసంకల్ప సూక్తం మనస్సును శుద్ధి పరుస్తుంది. మనస్సు అంటే అది ఒకటా? కాదు పదా? కాదు వందలా? కాదు వేలా? మరి అసంఖ్యాకమా? అవును, ఎంత పెద్ద సంఖ్యలతోనైనా మనస్సు తాలూకు పరిమాణాన్ని చెప్పలేం. అది అపారము, అనంతము అయినది. ఆ అపారమైన విశ్వచైతన్యమే నా మనస్సు. ఆ మనస్సు ఎల్లప్పుడూ శివసంకల్పంగా ఉండుగాక! అనే ప్రార్థన ఇందులో కనిపిస్తుంది.

నా మనసు కైలాసంలా స్థిరంగా, హిమగిరిలా నిర్మలంగా, నీలకంఠునిలాగా కష్టాలను భరించే శక్తి కలిగి ఉండాలి. మూడవ నేత్రంలా జ్ఞానాగ్ని ప్రసరింపజేసే వివేకం కలిగి ఉండాలి. ఏ మహాపురుషుణ్ణి... 'ఆయనే ఆదిత్యుని వంటి ప్రకాశవంతుడు, అజ్ఞానాంధకారానికి అతీతుడు... ఆయన మూలస్వరూపాన్ని, జనన రహస్యాన్ని ధీరులు, జ్ఞానులు మాత్రమే దర్శించగలర'ని వేదాలు తెలియచెబుతున్నవో — ఆయనే నా మనస్సుకు మంగళకరమైన శివసంకల్పాలను ప్రసాదించుగాక.

వర్ణించబడుతున్నాడో, ఆ పరమేశ్వరుడు శరీరరహితుడు, గుణాతీతుడు, పరమాత్మ స్వరూపుడు. ఆ దివ్యస్వరూపం నా మనసున ఎల్లప్పుడూ శివసంకల్పంగా ఉండుగాక.

23. గోభిర్జుష్టం ధనేసహ్యాయుషా చ బలేస చ।
ప్రజయా పశుభిః పుష్కరాక్షం తన్మే...॥

గోవులచే, ధనముచే, దీర్ఘాయుష్షుచే, బలముచే, సంతానముచే, పశువులచే కూడిన సంపదలను —— విశాల నేత్రాలుగల ఆ పరమశివుడు నాకు శివసంకల్పంగా అనుగ్రహించు గాక.

24. త్ర్యంబకంయజామహే సుగంధిం
పుష్టివర్ధనమ్। ఉర్వారుకమివబంధనాన్మృత్యో
ర్ముక్షీయమామృతాత్తన్మే.....స్తు॥

ప్రకృతికి పుష్టికారకుడైన త్ర్యంబకుడైన పరమేశ్వరుడిని పూజించుకొంటాము. పండిన దోసకాయ దానిమొక్క నుండి సహజంగా వేరుపడినట్లుగా, ఆయన మమ్మలను మరణబంధనాల నుండి విడిపించి, అమృతత్వాన్ని చేర్చుగాక.

25. కైలాస శిఖరే రమ్యే శంకరస్య శివాలయే।
దేవతాస్తత్ర మోదన్తి తన్మే....స్తు॥

రమ్యమైన కైలాస శిఖరంపైగల శంకరుని శివాలయంలో దేవతలు ఆనందపూర్ణులై ఉందురో... ఆ ధామాసందము — నా మనసున కూడా కలుగుగాక.

26. కైలాసశిఖరావాసా హిమవద్గిరిసంస్థితమ్।
నీలకంఠం త్రినేత్రంచ తన్మే.....స్తు॥


నా మనసు కైలాసంలా స్థిరంగా, హిమగిరిలా నిర్మలంగా, నీలకంఠునిలాగా కష్టాలను భరించే శక్తి కలిగి ఉండాలి. మూడవ నేత్రంలా జ్ఞానాగ్ని ప్రసరింపజేసే వివేకం కలిగి ఉండాలి.

27. విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖో
విశ్వతోహస్త ఉత విశ్వతస్పాత్।
సంబాహుభ్యాం నమతి
సంపతత్రైర్ద్యావాపృథివీ జనయన్ దేవ
ఏకస్తన్మే....స్తు॥

అన్నివైపుల కన్ను గలవాడు, అన్నివైపుల ముఖము గలవాడు, అన్నివైపుల చేతులు, అన్నివైపుల పాదములు గలవాడు ఒకడే దేవుడు. ఆయన ఆకాశం, భూమి, మొదలుగా సమస్త జగత్తుని సృష్టించినవాడు. ఆ విశ్వరూప పరమాత్మ నా మనస్సున శుభసంకల్పాలను నింపుగాక.

28. చతురో వేదానధీయీత
సర్వశాస్త్రమయం విదుః।
ఇతిహాసపురాణానాం తన్మే...॥

నాలుగు వేదాలూ, సమస్త శాస్త్రాలూ, ఇతిహాస, పురాణాల జ్ఞానం ఎల్లప్పుడూ నా మనసులో నిలిచి ఉండాలి. నా ఆలోచనలు శివస్వరూపంగా మారాలి.



29. మా నో మహాన్త
ముత మా నో అర్భకం
మాన ఉక్షన్తముత మా న ఉక్షితం। మా నో
వధీః పితరం మోత మాతరం ప్రియా మా న
స్తనువో రుద్రరీరిషస్తన్మే......॥

ఓ రుద్రా! మా పెద్దవారినైనా, చిన్నవారినైనా, యువకులను గానీ, వృద్ధులను గానీ క్రోధదృష్టితో చూడకు. మా తల్లితండ్రులను, మా ప్రియమైనవారిని, మా శరీరాలను నాశనం చేయవద్దు. మా అందరినీ కాపాడు. రుద్రుడా! నీ ఉగ్రరూపం మమ్మల్ని కాపాడుగాక. ఎవరి శ్రేయస్సును హరించకుండా, మమ్మల్ని సంరక్షించు.

30. మానస్తోకే తనయే మా న ఆయుషి మా
నో గోషు మా నో అశ్వేషు రీరిషః। వీరాన్మానో
రుద్రభామితోవధీర్హవిష్మంతో నమసా విధేమతే
తన్మే...... ॥

ఓ రుద్రా! మా పిల్లలపై, మా సంతానంపై, మా ఆయుష్షుపై, మా గోవులపై, మా అశ్వాలపై కానీ, లేక మా వీరులపై కానీ నీ ఘోర తేజస్సు ప్రసరింపచేయవద్దు. మేము నిన్ను యజ్ఞహవిస్సులచేత, వినమ్రతతో నమస్కరిస్తున్నాము. మాకు క్షేమం ప్రసాదించి, నా మనస్సు ఎల్లప్పుడూ శివసంకల్పమే కావాలని అనుగ్రహించు.

31. ఋతగ్ం సత్యంపరంబ్రహ్మ పురుషం
కృష్ణపింగలం। ఊర్ధ్వరేతం విరూపాక్షం
విశ్వరూపాయ వై నమో నమస్తన్మే.....స్తు॥

ఋతస్వరూపుడు, సత్యరూపుడు, పరబ్రహ్మస్వరూపుడు, కృష్ణపింగలవర్ణుడు, ఊర్ధ్వరేతస్స్వభావుడు, విరూపాక్షుడు, విశ్వరూపముగా విరాజిల్లుచున్న నీకు నేను నమస్కరిస్తున్నాను. అటువంటి శివస్వరూపం నా మనసులో ఎల్లప్పుడూ శివసంకల్పంగా నిలవాలి.

32. కద్రుద్రాయ ప్రచేతసే
మీఢుష్టమాయతవ్యసే। వోచేమ శంతమగ్ం
హృదే। సర్వోహ్యేష రుద్రస్తస్మై రుద్రాయ నమో
అస్తు తన్మే.....॥

సర్వజ్ఞుడు, కృపామయుడు, ఆరాధ్యుడైన రుద్రుడిని మేము స్తోత్రం చేస్తున్నాము. ఆయన జగత్తంతా తానే అయి ఉన్నాడు. అందువల్ల ఆ రుద్రునికి నమస్కారం. నా మనస్సు ఎల్లప్పుడూ శ్రేయోమార్గమైన శివసంకల్పం గానే ఉండాలి.

33. బ్రహ్మజజ్ఞానం ప్రథమం
పురస్తాద్విసీమతస్సురుచోవేన
ఆవః। సబుధ్నియా ఉపమా అస్య
విష్ఠాస్సతశ్చయోనిమసతశ్చ వివస్తన్మే.....స్తు॥

సృష్టి ఆరంభంలో బ్రహ్మ (వేదజ్ఞానం) ఉద్భవించింది. అది అన్ని దిక్కులలో

వ్యాపించి, దివ్యకాంతితో ప్రకాశించింది. దాని ప్రతిరూపమే ఈ విశ్వం. అది సత్యమునూ, అసత్యమునూ ప్రసవించినది. అటువంటి పరబ్రహ్మస్వరూపం నా మనస్సులో శివసంకల్పంగా ప్రతిష్ఠింపబడాలని ప్రార్థన.

34. యః ప్రాణతో నిమిషతో మహిత్వైక ఇద్రాజా జగతో బభూవ। య ఈశే అస్య ద్విపద శ్చతుష్పదః కస్మై దేవాయ హవిషా విధేమ తన్మే...స్తు॥

ప్రాణంతో జీవించే ప్రతి జీవిని, ఎల్లప్పుడూ జాగ్రత్తగా కాపాడేవాడు... తన మహత్త్వముతో జగత్తుకి ఏకైక రాజుగా ఉన్నవాడైన పరమేశ్వరుడు... ద్విపాద జీవులైన మానవులకూ, చతుష్పాదములైన పశువులకూ అధిపతి. అట్టి మహాదేవునికి మనము యజ్ఞద్రవ్యములతో సమర్పించి పూజింతుము. ఆయన మా మనసును శుభసంకల్పమయ్యేలా అనుగ్రహించుగాక.

35. య ఆత్మదా బలదా యస్య విశ్వ ఉపాసతే ప్రశిషం యస్య దేవాః। యస్య ఛాయామృతం యస్య మృత్యుః కస్మై దేవాయ హవిషా విధేమ తన్మే....స్తు॥

ఆత్మను ప్రసాదించువాడు, బలాన్ని ఇచ్చువాడు, దేవతలందరూ ఎవ్వని ఆజ్ఞకు మాత్రమే లోబడివున్నారో, ఎవ్వని నీడలో అమృతత్వమూ, మరణమూ ఉన్నాయో – ఆయనే పరమాత్ముడు. ఆ పరమేశ్వరునికే మేము పూజచేసి హవిస్సమర్పణ చేస్తాము. ఆ స్వరూపం నాకై కలుగుగాక.

36. గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం। ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియం తన్మే....స్తు॥

సుగంధముతో నిండినది, ఎవరిచే జయింపబడనిది, ఎల్లప్పుడూ పుష్టి, సంపద, ఐశ్వర్యాన్ని ప్రసాదించేది, సమస్త జీవులకు పాలకురాలు అయిన – ఆ లక్ష్మీదేవిని నేను ఎల్లప్పుడూ ఆహ్వానిస్తున్నాను అనే శుభసంకల్పం నాది కావాలి.

37. యోరుద్రో అగ్నౌ యో అప్సు య ఓషధీషు యోరుద్రోవిశ్వా భువనావివేశతస్మైరుద్రాయనమోఅస్తు తన్మే...స్తు॥

అగ్నిలోనూ, జలములలోనూ, ఔషధాలలోనూ ఉన్నవాడు, సమస్త జగత్తులో ప్రవేశించి వ్యాప్తమై ఉన్నవాడు – ఆ రుద్రునికి నమస్కరించే శుభసంకల్పం నా మనసున ఎల్లప్పుడూ కలుగుగాక.

38. నమకం చమకం చైవ పురుషసూక్తం చ యద్విదుః। మహాదేవేన తత్తుల్యం తన్మే...సు॥

వేదవిదులు చెప్పే నమకం, చమకం, పురుషసూక్తం – ఇవన్నీ మహాదేవుని సాక్షాత్కారానికి ఉపకరిస్తాయి. వాటిలో ప్రతిపాదించిన భగత్తత్త్వం నాకు శుభసంకల్పమై ఉందు గాక.

ఫలశ్రుతి : య ఇదగ్ం శివసంకల్పగ్ం సదా ధ్యాయన్తి బ్రాహ్మణాః। తే పరం మోక్షం గమిష్యంతి తన్మే...స్తు॥

ఈ శివసంకల్పాన్ని ఎల్లప్పుడూ ధ్యానించే బ్రహ్మజ్ఞానులు – పరిపూర్ణ మోక్షాన్ని పొందుతారు. ఆ మోక్షప్రాప్తి నాకు కూడా కలుగు గాక.

సర్వజ్ఞుడు, కృపామయుడు, ఆరాధ్యుడైన రుద్రుడిని మేము స్తోత్రం చేస్తున్నాము. ఆయన జగత్తంతా తానే అయి ఉన్నాడు. అట్టివాడైన ఆ రుద్రునికి నమస్కారం. నా మనస్సు ఎల్లప్పుడూ శ్రేయోమార్గమైన శివసంకల్పం గానే ఉండాలి. ఈ శివసంకల్పాన్ని ఎల్లప్పుడూ ధ్యానించే బ్రహ్మజ్ఞానులు – పరిపూర్ణ మోక్షాన్ని పొందుతారు.

అక్టోబర్ 2025 | వెల రూ.51

మాసపత్రిక

భక్తి పత్రిక

ISSN 2456-3269

